# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 356 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | 13-2-2025 | వెల : .రూ. 5.00




## వరంగల్ వచ్చే ధైర్యం చేయని రాహుల్

- ప్రజలు నిలదీస్తారనే భయంతో పారిపోయారు
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు

హైదరాబాద్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్ వచ్చే ధైర్యం లేక పారిపోయారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో జాగృతి మహిళా -మిగతా 3 లో





రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు

అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమిక్ష

మిగిలిన వారి కోసం మరోమారు కులగణన

## స్థానిక ఎన్నికలు
# మరింత ఆలస్యం

### న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు

హైదరాబాద్,

తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమిక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి -మిగతా 3 లో



## ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

- మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం

న్యూఢిల్లీ,

ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. -మిగతా 3 లో



## సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు

- కష్టపడకుండానే డబ్బులు వస్తే..పనిచేస్తారా
- రాజకీయ పార్టీల ఉచిత హామీలపై సుప్రీం వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,

ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని -మిగతా 3 లో



## సనాతనధర్మ పరిరక్షణ యాత్రలో పవన్ కళ్యాణ్


### కేరళలో అగస్త్యమహర్షి ఆలయ సందర్శన

కొచ్చి,

తిరుమల లడ్డూ వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.. తిరుమల లడ్డూ వివాదం దురదృష్టకరం అని అన్నారు. ప్రస్తుతం సనాతన ధర్మ యాత్రలో ఉన్న పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయాల నుంచి ఎవరూ డబ్బులు -మిగతా 3 లో

## శాస్త్రీయంగానే
# తెలంగాణ కులగణన

- సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం
- 16నుంచి 28 వరకు ఎన్యూమరేటర్లకు సమాచారాం ఇవ్వాలి
- 42శాతం బిసి రిజర్వేషన్ కోసం కేబినేట్ తీర్మానం
- చట్టబద్దత కోసం కులగణన బిల్లు కేంద్రానికి పంపుతాం
- మీడియాకు వివరించిన డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,

తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ కారణాల వల్ల కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వే సిబ్బందికి వివరాలు అందజేయాలని సూచించారు. రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా అందరూ చూసుకోవాలని కోరారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన -మిగతా 3 లో






## నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఇసి

- తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు
- ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఇసి
- రాజకీయ పార్టీలతో భేటీ కుదరని ఏకాభిప్రాయం

హైదరాబాద్,

స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను కల్పిత అభ్యర్థిగా పెట్టాలా వద్ద అనే అంశం రాజకీయ పార్టీల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అయింది. కాంగ్రెస్ పార్టీ ఈ పద్ధతిని వ్యతిరేకించగా బిఆర్ఎస్ పార్టీ స్వాగతించింది. బీజేపీ మాత్రం రాష్ట్ర ఎన్నికల సంఘంకి ఆ -మిగతా 3 లో

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమది ఒంటరి పోరాటమే



- బెంగాల్లో వరుసగా నాలుగోసారి విజయం సాధిస్తాం
- సీఎం మమతా బెనర్జీ ఆసక్తికర వ్యాఖ్యలు

కోల్‌కతా

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ ఒంటరి పోరాటంచేస్తుందని ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో 2026 ఏప్రిల్-మే నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో ప్రకటించారు. పార్టీ అధికార పత్రిక జాగో బంగ్లా ఈ విషయం వెల్లడించింది. తమకు ఎవరి మద్దతు అవసరం లేదని కూడా స్పష్టంచేసింది. ఇండియా బ్లాక్‌లోని కాంగ్రెస్, తదితర పార్టీలతో పొత్తు లేకుండా టీఎంసీ -మిగతా 3 లో

నీలగిరి ఎక్స్‌ప్రెస్

గురువారం 13 ,ఫిబ్రవరి 2025

# స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

(మొదటి తరువాయి)

కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవకాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది. ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్.. ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

# శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన

(మొదటి తరువాయి)

మాట్లాడుతూ... 'బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుంది. శాసనసభలో బిల్లు ఆమోదం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించాం. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తాం. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతాం. రాజకీయ లబ్ది పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నాం' అని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పై అసెంబ్లీలో లెక్కలతో సహా సీఎం సభ దృష్టికి తెచ్చారని, అసెంబ్లీలో చర్చ సందర్భంగా అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సలహాలు సూచనలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని ఆయన పేర్కొన్నారు. 3.1శాతం మంది మాత్రమే ఇంటి యజమానులు సర్వేలో పాల్గొనలేదన్నారు. కొద్దిమంది ఇంటికి తాళాలు వేసి వెళ్లారని ఆయన తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వాళ్ళు ఉద్దేశపూర్వకంగా సర్వేకు రాలేదని, సర్వేలో పాల్గొని వారి కోసం మరోసారి కుటుంబ సర్వేకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. టోల్ ఫ్రీ ద్వారా కూడా సమాచారాన్ని ఇస్తే ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని భట్టి విక్రమార్క తెలిపారు. మండల కేంద్రాల్లో రాష్ట్ర జనాభా లెక్కల్లోకి రావాలని అందర్ని కోరుతున్నామన్నారు. అంతేకాకుండా.. 'లెక్కలోకి వచ్చి జన జీవన స్రవంతిలో కలవాలని కేసీఆర్ లాంటి వాళ్ళను కోరుతున్నాను. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాల నమోదు పూర్తి చేసి? లెక్కలన్నీ క్యాబినెట్ లో పెట్టి బీసీలకీ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. మార్చి మొదటి వారంలో క్యాబినెట్ లో పెట్టి తర్వాత అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేస్తాం. .ఈ బిల్లును కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం. పార్లమెంటు లో కూడా ఈ బిల్ పెట్టి ఆమోదించేలా రాహుల్ గాంధీని, ప్రధానిని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి వారి మద్దతు కూడా గడతాం. దశాబ్దాల బిసిల కల నెరవేర్చుతాం. కలసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను తీసుకుని ఢిల్లీ వెళతాం. స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తాం. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మేం చేసే కార్యక్రమానికి మద్దతు పలకాలని కోరుతున్నాం. ప్రగతిశీల భావజాలలు ఉన్న అందరు కలిసి రావాలి.' అని భట్టి విక్రమార్క అన్నారు.

# నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఇసి

(మొదటి తరువాయి)

అధికారం లేదని.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పింది. సిపిఎం నోటా ఉండాలని.. కానీ అభ్యర్థిగా గుర్తించోద్దని స్పష్టం చేసింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం భేటీ అయింది. ట్రయల్ ప్రాతిపదికన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నోటా ను కూడా ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాల వద్దా అనే అంశం రాజకీయ పార్టీ ల అభిప్రాయం తీసుకుంది. రాజకీయ పార్టీ ల ముందు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రతిపాదనలు పెట్టింది. ఎన్నికల ఫలితాలను ప్రకటించేటప్పుడు నోటాను 'కల్పిత ఎన్నికల అభ్యర్థి'గా పరిగణించడం, పోటీ చేస్తున్న అభ్యర్థి , 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా అత్యధిక సంఖ్యలో సమాన ఓట్లను పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించడం. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ వ్యక్తిగతంగా 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా కంటే తక్కువ ఓట్లు పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరూ ఎన్నికైనట్లు ప్రకటించబడరు. ఎవరు ఎన్నిక కానట్లు అయితే, ఆ స్థానానికి తిరిగి ఎన్నిక నిర్వహించబడుతుంది. నోటా కంటే తక్కువ ఓట్లు పొందిన పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కారు? తిరిగి ఎన్నికలో, నోటాకు మళ్లీ అత్యధిక ఓట్లు వస్తే, తదుపరి ఎన్నికలు నిర్వహించబడవు, అత్యధిక ఓట్లు ఉన్న పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించబడుతుంది. ఈ ప్రతిపాదనలు పై రాజకీయ పార్టీ లు భిన్న అభిప్రాయాలను వెలిబుచ్చాయి. కాంగ్రెస్ పార్టీ కల్పిత అభ్యర్థిగా పరిగణించడాన్ని వ్యతిరేకించింది? నోటా ఎక్కువ ఓట్లు వచ్చి ఎన్నికలు మళ్ళీ నిర్వహించాలని అంటే అటు ప్రభుత్వానికి, ఇటు అభ్యర్థులకు ఖర్చు పెరుగుతుందని ఆ పార్టీ నేతలు అన్నారు. ఏకగ్రీవానికి బెదిరింపులు, బలప్రదర్శన చేసే అవకాశం ఉందనీ ఆ పార్టీ పేర్కొంది. సుప్రీంకోర్టు లో కేసు ఉందని మా అభిప్రాయం ఇప్పుడే చెప్పలేమని బీజేపీ అంది. స్టేట్ ఎలక్షన్ కమిషన్ కు ఈ విషయంపై నిర్ణయం తీసుకునే అవకాశం లేదనీ పంచాయతీ ఎన్నికలు ఎలా నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవాల్సింది ప్రభుత్వం అని స్పష్టం చేసింది. నోటా తో ఎన్నిక ఉండాలని సుప్రీంకోర్టు ఇప్పటికే చెప్పింది. నోట ఉండాలని అయితే అభ్యర్థి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తె రీ ఎలక్షన్ కరెక్ట్ కాదనీ సిపిఎం చెప్పింది?.తమ అభిప్రాయాన్ని రెండు రోజుల్లో చెప్తామని టిటీడీపీ చెప్పగా సింగల్ కాండిడేట్ ఉన్నా నోటా ఉండాలన్న జనసేన పార్టీ.. చెప్పింది. రాష్ట్రంలో సర్పంచ్ పదవుల వేలంను అరికట్టడానికి కల్పిత అభ్యర్థి నిర్ణయం అని రాష్ట్ర ఎన్నికల సంఘం అంటుంది. ఇప్పటికే మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలు కల్పిత అభ్యర్థి విధానం ను అవలంభిస్తున్నాయని ఎన్నికల సంఘం రాజకీయ పార్టీ ల ముందు పెట్టింది.

## సనాతనధర్మ పరిరక్షణ

# యాత్రలో పవన్ కళ్యాణ్

(మొదటి తరువాయి)



ఆశించకూడదని.. కానీ అలా జరగకపోవడం బాధాకరమని అన్నారు. ఘటనకు బాద్యులైన నిందితులు అరెస్టయ్యారని అన్నారు. తిరుమల కల్తీ నెయ్యి కేసులో ఇటీవల సీబీఐ నలుగురిని అరెస్ట్ చేసిన క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.సనాతన ధర్మ యాత్రలో భాగంగా బుధవారం కేరళ, తమిళనాడులోని వివిధ పవిత్ర స్థలాలకు పవన్ కళ్యాణ్ తీర్థయాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా తమిళనాడులోని పవిత్ర స్థలాలకు ఆధ్యాత్మిక యాత్రకు బయలుదేరారు. కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన తన ప్రయాణంలో శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని దర్శించుకొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పవన్ కళ్యాణ్ కేరళ పర్యటనకు వెళ్లారు. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు ఆలయాలను పవన్ సందర్శించనున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఆయన కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పవన్ కళ్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి ఉన్నారు. బుధవారం సాయంత్రం తిరువనంతపురంలోని పరశురామ స్వామి ఆలయాన్ని పవన్ సందర్శించనున్నారు. మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర మీనాక్షి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర, స్వామిమలైయ్, తిరుత్తణి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలకు పవన్ వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు కేరళ, తమిళనాడులోని పలు పుణ్య క్షేత్రాలను పవన్ కళ్యాణ్ దర్శించుకోనున్నారు. పవన్ కళ్యాణ్ నడుము నొప్పి బాధపడుతుండడంతో రాష్ట్రం సచివాలయంలో మంత్రులు, ముఖ్య కార్యదర్శులతో సిఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశానికి ఆయన రాలేదు. మంత్రి నాదెండ్ల మనోహర్ కలుగ జేసుకొని పవన్ రెండు వారాలుగా తీవ్రమైన నడుము నొప్పితో బాధపడుతున్నారని, అందుకే సమావేశానికి రాలేదని చెప్పారు. రెండు మూడు రోజుల్లో విధులకు హాజరవుతారని వివరణ ఇచ్చారు. వెంటనే చంద్రబాబు స్పందించారు. పవన్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించానని, కానీ దొరకలేదని, ఇప్పుడెలా ఉన్నారని బాబు అడిగారు. కాస్త పర్వాలేదని మనోహర్ జవాబిచ్చారు.

## వరంగల్ వచ్చే ధైర్యం

# చేయని రాహుల్

(మొదటి తరువాయి)

విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకిచ్చిన హామీలపై నిలదీస్తారనే భయంతో రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారని ఆరోపించారు. వరంగల్ లో రాహుల్ గాంధీ చ్చిన రైతు డిక్లరేషన్ అమలే కాలేదని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పితే ప్రజలు ఊరుకోబోరని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ఎక్కడా తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఇక్కడి కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మకం లేక ఎన్నికలప్పుడు ఢిల్లీ నుంచి నాయకులను తీసుకొచ్చారని విమర్శించారు. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ వచ్చి చిలుక పలుకులు పలికారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖం కాదు. సోనియా, ప్రియాంక, రాహుల్ గాంధీల ముఖం చూసి మహిళలు కొంత వరకు ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు అయినా మహిళలకు 2500 ఇవ్వడం లేదు . రేవంత్ రెడ్డి మహిళలకు రూ .35 వేల చొప్పున బాకీ పడ్డారని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో క్రైమ్ రేటు 20 శాతం పెరిగిందని అన్నారు. ఆడపిల్ల కాలేజీకి వెళ్తే ఇంటికొచ్చే వరకు ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిందని, శివారు ప్రాంతాల్లోని ఇళ్లలో దొంగలు చెలరేగుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఒక్క మతకల్లోలం జరగలేదని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాకా ఎక్కడో ఒక చోట తరుచూ మతకల్లోలాలు జరుగుతున్నాయి,రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీటీవీల్లో 70 శాతం పనిచేయడం లేదని ఆరోపించారు.

భద్రత కోసం కూడా మహిళలు పోరాటం చేయాల్సిరావడం బాధాకరమని అన్నారు. కేసీఆర్ పై అక్కసుతో కేసీఆర్ కిట్ లను నిలిపివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తుందని కవిత దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ ఆస్పత్రులపై శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చి బస్సుల సంఖ్యను తగ్గించారని, బీడీ కార్మికులకు పెన్షన్ ను 4 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

(మొదటి తరువాయి)

ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షయల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

## సోమరులను తయారు చేస్తున్న

# ఉచిత పథకాలు

(మొదటి తరువాయి)

వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద‌ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమది ఒంటరి పోరాటమే

(మొదటి తరువాయి)

ఒక్కటే మూడింట రెండు వంతుల మెజారిటీతో గెలిచి బెంగాల్‌లో వరుసగా నాలుగోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని మమత ధీమా ప్రకటించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు వేర్వేరుగా పోటీచేయడం వల్ల ఓట్లు చీలి భాజపా గెలవడంతో అందరికీ భయం పట్టుకున్నందునే తృణమూల్ ఇలాంటి అనవసర వ్యాఖ్యలు చేస్తోందని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యానించింది. మరోవైపు ఢిల్లీలో ఉచితాలు పంచినా ఆప్ ఓడిపోయినట్లే బెంగాల్‌లో కూడా టీఎంసీ పరాజయం పాలవుతుందని రాష్ట్ర భాజపా నాయకులు హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ వెన్నుపోటు వల్లే ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఓడిపోయిందని, ప్రతిపక్ష ఇండియా కూటమిలో కొనసాగే హక్కు కాంగ్రెస్‌కు లేదని టీఎంసీ లోక్ సభ సభ్యుడు కీర్తి ఆజాద్ ఢిల్లీలో విమర్శించారు. కాంగ్రెస్ మునిగిపోతున్న పడవ అయినా అది మిత్రపక్షాలను వెన్నుపోటు పొడుస్తూనే ఉందని వ్యాఖ్యానించారు. భాజపా ఇతర పార్టీలతో కలసి రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిందనే వాస్తవాన్ని కాంగ్రెస్ గ్రహించడం లేదన్నారు. కాంగ్రెస్‌కు దురహంకారం ఎక్కువని, ఇండియా కూటమికి మమతా బెనర్జీయే నాయకత్వం వహించాలని ఆజాద్ పేర్కొన్నారు.

## తెలుగు పంచాంగం 13/2/2025, బుధవారం

**సమయ సమాచారం:**
**సూర్యోదయం:** ఉదయం 6:47
**సూర్యాస్తమయం:** సాయంత్రం 6:13
**తిథి:**
**కృష్ణ పక్ష ప్రతిపద:** ఫిబ్రవరి 12 రాత్రి 7:23 నుండి ఫిబ్రవరి 13 రాత్రి 8:22 వరకు
**కృష్ణ పక్ష ద్వితీయ:** ఫిబ్రవరి 13 రాత్రి 8:22 నుండి ఫిబ్రవరి 14 రాత్రి 9:52 వరకు
**నక్షత్రం:**
**మఖ:** ఫిబ్రవరి 12 రాత్రి 7:35 నుండి ఫిబ్రవరి 13 రాత్రి 9:07 వరకు
**పూర్వ ఫల్గుని:** ఫిబ్రవరి 13 రాత్రి 9:07 నుండి ఫిబ్రవరి 14 రాత్రి 11:09 వరకు
**శుభ సమయాలు:**
**అమృతకాలం:** సాయంత్రం 6:34 నుండి రాత్రి 8:16 వరకు
**అభిజిత్ ముహూర్తం:** మధ్యాహ్నం 12:07 నుండి 12:53 వరకు
**అశుభ సమయాలు:**
**రాహుకాలం:** మధ్యాహ్నం 1:56 నుండి 3:21 వరకు
**యమగండం:** ఉదయం 6:47 నుండి 8:13 వరకు
**దుర్ముహూర్తం:** ఉదయం 10:36 నుండి 11:21 వరకు, మధ్యాహ్నం 3:10 నుండి 3:56 వరకు
**వర్జ్యం:** ఉదయం 5:48 నుండి 7:32 వరకు
**పండితుల సూచన:**
గురువారం రోజున గురు గ్రహానికి సంబంధించిన పూజలు చేయడం శ్రేయస్కరం.

## వెల్దండలో పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటే కార్యక్రమం



**వెల్దండ, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, పర్యావరణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ డి. కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం వెల్దండ మండల సమీపంలోని యెన్నం ఆసుపత్రి ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, వేసవికాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే కారణంగా, నాటిన ప్రతి మొక్కను నీరు పోసి పెంచి సంరక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్సిఎఫ్ కోఆర్డినేటర్ లయన్ జి. చెన్న కిషన్ రెడ్డి, జోన్ చైర్మన్ సంపత్ జనార్దన్ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి డోనాదుల మహేష్, కోశాధికారి గుజ్జేరి నరసింహ, జిల్లా చైర్మన్ జూలూరి రమేష్, ఓంకారం, కండె సత్యం,జూలూరు లింగయ్య, సునంద, రీజియన్ చైర్మన్ తిప్ప శీను, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు నటరాజ్ యాదయ్య, ఎం. చంద్రశేఖర్, అంజిరెడ్డి, మదన్, లయన్స్ క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ సత్యనారాయణ, సెకండ్ వైస్ గవర్నర్ సురేష్ జింగు నాని, పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2 నుంచి దాసరినెమిలిపూర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**నల్గొండ, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మార్చి 2 నుంచి 6 వరకు దాసరినెమిలిపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 38వ బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. బుధవారం డిండి మండలం దాసరినెమిలిపూర్ గ్రామంలో బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలనుకుంటున్నట్లు చెప్పారు. "ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని, శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని కోరుకుంటున్నాను" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రం, గంగిడి నరేందర్ రెడ్డి, గంగిడి కొండల్ రెడ్డి, పసునూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుద్ధపల్లి గ్రామ అభివృద్ధి కోసం నిధుల మంజూరు కోసం ఎంపీ, ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి



**మాడ్గుల, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాడ్గుల మండలంలో వివిధ గ్రామాల అభివృద్ధి కోసం జరిగిన కార్యక్రమంలో సుద్ధపల్లి గ్రామ పంచాయతీ వద్ద ఎంపీ మల్లు రవి, శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహా లను గ్రామస్థులు సన్మానించారు. ఈ సందర్భంగా సుద్ధపల్లి గ్రామ పరిధిలో వాగు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, వింజమూరు ఎక్స్ రోడ్ నుండి ఆశీరెడ్డి పల్లి వరకు బీటీ రోడ్ మరమ్మత్తులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా, ఎస్సీ కాలనీలో రేణుక ఎల్లమ్మ గుడికి ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. పార్లమెంట్ సభ్యులకు సుద్ధపల్లి గ్రామ పంచాయతీ నుండి వాగు వరకు అండర్ గ్రౌండ్ నిధుల మంజూరు రూ. 50 లక్షలు, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ కోసం రూ. 20 లక్షలు మంజూరు చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి. ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కాట్ల యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గ్యార. నర్సింహా, జింకల భాస్కర్, రేవంత్ మిత్ర మండలి అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జ. సత్యం గౌడ్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎర్రోళ్ల రాఘవేందర్



**కడ్తాల్, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ గ్రామానికి చెందిన ముత్తి తులసీదాస్ మరణం తెలిసిన వెంటనే, బాధిత కుటుంబాన్ని తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఇలాంటి పరిస్థితుల్లో బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తూ, ఏ ఆపద వచ్చినా తమ మద్దతు ఉంటుందని తెలిపారు. వారి మనోధైర్యాన్ని నింపుతూ, 3 వేల రూపాయల నగదు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం, అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న కాలే జంగమ్మను వారి స్వగృహంలో పరామర్శించి, త్వరగా కోలుకోవాలని కోరారు. వారికి రెండు వేల రూపాయల నగదు ఆర్థిక సహాయం, బ్రెడ్, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సిలువేరు మాధవులు, సభ్యులు క్యామ మహేష్, మాజీ వార్డు సభ్యులు కేశని బుచ్చయ్య ముదిరాజ్, మూడ యాదగిరి ముదిరాజ్, రాయి కంటి బిక్షపతి, మల్లయ్య, గ్రామ పెద్దలు తుప్పరి వెంకటయ్య, కడ్తాల్ అంబేత్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు సిద్ధిగారి దాసు, కందికంటి శివ గౌడ్, కొప్పు కృష్ణ, పోతగళ్ళ మురళి, కొప్పు కుమార్, దుడ్డు నాగరాజు, కంబాల రాములు, కాలే మల్లేష్, సిద్ధిగారి మహేష్, గండికోట శేఖర్, వరికుప్పల మహేష్, ఎండి షాకీర్, యువకులు, నాయకులు, పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ,ఎమ్మెల్యేల పర్యటనలో ఉద్రిక్తత

### – పర్యటనను అడ్డుకున్న గ్రామస్తులు



**మాడుగుల, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం మాడ్గుల మండలంలోని పలు గ్రామాల్లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే, ఎంపీలు చేరుకున్న సమయంలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. గ్రామస్తులు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ "రిజర్వాయర్ మాకు వద్దు మా గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి" అంటూ ప్లే కార్డులతో నినాదాలు చేశారు. స్థానికుల నిరసన తీవ్ర రూపం దాల్చడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ పరిణామాన్ని గమనించిన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి అక్కడి నుంచి వెనుదిరిగి వెళ్లిపోయారు. ప్రజా ప్రతినిధుల పట్ల గ్రామస్తుల నిరసన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గ్రామాన్ని మండల కేంద్రంగా గుర్తించాలని ప్రజలు పట్టుదలగా ఉండగా, అధికార వర్గాలు దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది.

# వనపర్తికి ఐటీ టవర్ మంజూరు

–టవర్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
–రూ. 22కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ
–వనపర్తి ఎమ్మెల్యే మేగా రెడ్డి



**వనపర్తి, ఫిబ్రవరి 12( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
వనపర్తి జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ఐటీ టవర్ ను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వనపర్తిలో విద్యాభ్యాసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాపై ప్రత్యేక అభిమానంతో ఐ టీ టవర్ ను మంజూరు చేయడంతో పాటు.. 22 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ జీవో విడుదల చేయడం జరిగిందని వనపర్తి ఎమ్మెల్యే.మేఘా రెడ్డి తెలిపారు. గ్రామీణ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం మంజూరు చేసిన ఈ ఐటీ టవర్ ను జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న నాగవరంలో రెండు ఎకరాల స్థలంలో నిర్మించనున్నట్లు వెల్లడించారు. 250 మంది ఐటి ప్రొఫెషనల్స్ పనిచేసుకునే విధంగా ఐటీ టవర్ నిర్మాణం జరుగుతుందని,దీని నిర్మాణాన్ని సంవత్సర కాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. ఐటీ టవర్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎంపీ. మల్లు రవిలకు ఎమ్మెల్యే. మేఘా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

## వెల్దండలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నష్టపోయిన కుటుంబాన్ని పరామర్శించిన నేతలు



**వెల్దండ, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగరంలో మంగళవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు పూర్తిగా ఖాళీ పోయి, నష్టపోయిన కొమ్ము లక్ష్మమ్మ కుటుంబాన్ని బుధవారం వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య పరామర్శించారు. మానవతా హృదయంతో మట్ట వెంకటయ్య వ్యక్తిగతంగా 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా, ఇల్లు కాలిపోయినందుకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి, నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యల పుల్లయ్య, గుద్దటి కిష్టాలు, దాసరి మహేష్, గంగ పొగు అంజి, మారేపల్లి శీను, సిమ్ముల తిరుపతిరెడ్డి, కృష్ణయ్య, చంద్రయ్య, సత్యం, ఉడుత పరమేష్, మట్ట భరత్ గౌడ్, గడుసు రాజేష్, గంగపోగు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పిట్టల ఆంజనేయులు మృతి



**లింగాల, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
లింగాల మండలం పరిధిలోని వల్లభాపూర్ గ్రామానికి చెందిన పిట్టల ఆంజనేయులు (30) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం, మానాజీపేట నుంచి వల్లభాపూర్‌కు వెళ్తుండగా మూలమలుపు వద్ద వాహనం అదుపుతప్పి బైకు కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలు కావడం జరిగింది. స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆంజనేయులు మృతి చెందారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాలాజీ సింగ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోతుగంటి అశోక్



**కడ్తాల్, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల పరిధిలో తెలంగాణ ఉద్యమ నేత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్యపాత్ర వహించిన మహోన్నత వ్యక్తి, రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కడ్తాల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్, బాలాజీ సింగ్ జన్మదిన సందర్భంగా ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరుకున్నారు.

## బాలాజీ సింగ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎస్కే ముస్తఫా

**చారకొండ, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో తెలంగాణ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన బీజాలు ఏర్పాటు చేసి, తెలంగాణ రాష్ట్రం వచ్చే వరకు నిరంతర పోరాటం చేసిన నేత, రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్కే ముస్తఫా (బుజ్జి బాయ్). ఎస్కే ముస్తఫా మాట్లాడుతూ, ఠాగూర్ బాలాజీ సింగ్ ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.

## ఘనంగా ఠాగూర్ బాలాజీ సింగ్ జన్మదిన వేడుకలు



**వెల్దండ, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మండల కేంద్రంలో టిపిసిసి అధికార ప్రతినిధి & రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, నాయకులు వావిళ్ళ సంజీవ్ కుమార్ యాదవ్, జయప్రకాష్, మాజీ ఎంపీపీ జక్కుల చిన్న జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో బాలాజీ సింగ్ కి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్వత్ రెడ్డి, కొయ్యల పుల్లయ్య, పోలే రాజు, కటిక రామస్వామి, తక్కెళ్ళపల్లి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల మేలుకోరి పూజలు నిర్వహించే పూజారిపై ఇంత దారుణమా?

**-చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన పూజారి సౌందర్య రంగరాజన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా**
**-దాడికి పాల్పడ్డ వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి**
**-అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నిత్యం వేదమంత్రాలు పఠిస్తూ, అర్చనలు అభిషేకాలు నిర్వహించే వేద పురోహిత బ్రాహ్మణులు, చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన పూజారి సౌందర్య రంగరాజన్ పై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణిస్తూ, దాడి విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ నాయకుడు నడుకుల రఘునాథ్ యాదవ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిలుకూరి బాలాజీ దేవాలయం నందు ఎన్నో ఏళ్లుగా ప్రధాన పూజారిగా సేవలందిస్తూ ఆలయ అభివృద్ధిని ఎంతో ఘనంగా తీర్చిదిద్ది, లక్షలాది మంది భక్తుల కోరికలు తీరే విధంగా భగవంతునికి భక్తునికి మధ్య వారధిగా నిలిచి భక్తులందరి కోర్కెలను భగవంతునికి విన్నవించి వేద మంత్రాల ద్వారా భక్తుల మొక్కులు చెల్లించి అందరి మంచినీ కోరే ఒక వేద పురోహిత బ్రాహ్మణులపై దాడి సమంజసం కాదని, ప్రభుత్వం పోలీసులు స్పందించి దాడి చేసిన వారిని అందరిని అరెస్టు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుని, ఆలయ వద్ద ప్రతిష్టమైన బందోబస్తులు ఏర్పాటు చేసి ఇక ముందు ఇలాంటి చర్యలు జరగకుండా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# వైభవంగా వేంకటేశ్వరస్వామి రథోత్సవం.. తరలివచ్చిన భక్తజనం





**యాచారం,ఫిబ్రవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
తక్కళ్లపల్లి కొత్తపల్లి గుట్టపై వైభవంగా వేంకటేశ్వరస్వామి రథోత్సవం.. తరలివచ్చిన భక్తజనం .తక్కల్లపల్లి కొత్తపల్లి వెంకటేశ్వర స్వామి గుట్టపై శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం మరియు మరకత శివలింగం మల్లికార్జున స్వామి దేవస్థానం లో శ్రీ గోదాదేవి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవంలో సందర్భంగా రథోత్సవం, సత్యనారాయణ స్వామి వ్రతాలు వేద పండితులు వట్టిపల్లి సుధాకర్ శర్మ ప్రవీణ్ కుమార్ శర్మ , ప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు . వేంకటేశ్వరస్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి.. మొక్కులు సమర్పించుకున్నారు. జాతర మహోత్సవం సందర్భంగా వేంకటేశ్వర స్వామి గుట్ట ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు



ఒక్కసారిగా మార్మోగాయి ... పూజా కార్యక్రమం అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు ఆలూరు కవిత రవీందర్ గుప్త, కట్టే గుమ్మాల సువర్ణ వెంకట్ రెడ్డి, కట్టే గుమ్మల లలిత నారాయణ రెడ్డి, కందూరి రేణుక సాయిరాం గుప్త, కందూరి ఈశ్వరయ్య గుప్త, ఆలయ వ్యవస్థాపకులు గోలి తిరుపతియ్య కుమారులు దేవాలయ కమిటీ సభ్యులకు వివిధ గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు

# సరోజినీ దేవి పుట్టినరోజు సందర్భంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆంగ్ల విద్యపై ప్రత్యేక కార్యక్రమం

**తూడుకుర్తి, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా తూడుకుర్తి మండల పరిధిలోని సరోజినీ దేవి పుట్టినరోజు సందర్భంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆంగ్ల విద్యపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈరోజు ప్రత్యేకంగా ఆంగ్ల ఉపన్యాసాలు, ఆంగ్ల విద్య పై ప్రత్యేక క్లాసులు నిర్వహించబడ్డాయి. విద్యార్థులకు ఆంగ్లభాషపై పట్టు సాధించడానికి డాక్టర్ కే లక్ష్మణ్ ను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ మోటివేటర్, సైంటిస్ట్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్పోకెన్ ఇంగ్లీష్ ఫౌండర్, మానసిక నిపుణులు, అసోసియేషన్ మెంబర్ అఫ్ అమెరికన్ సైకాలజికల్ అసోసియేట్ ముఖ్య అతిథిగా వచ్చి, మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. విద్యార్థులకు ఆంగ్లభాషపై మక్కువ పెంచడానికి, నమ్మకంతో నేర్చుకున్న పదాలను సరైన వాక్య నిర్మాణం చేయడానికి, భాష పట్ల భయాన్ని వీడడానికి కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ, "నమ్మకంతో ఆత్రుతతో నేర్చుకున్న పదాలను సరియైన వాక్య నిర్మాణం చేయాలి. భాష పట్ల భయాన్ని వీడాలి. పరిసరాలను మాట్లాడే విధంగా మార్చుకోవాలి. ఇది నాకు రాదనే భావన మనసులో నుండి తీసేయాలి. పత్రికలో ఇంగ్లీష్ సంబంధిత వార్తలు, ఆర్టికల్స్ చదవడానికి ప్రయత్నించాలి. రావని విషాన్ని ఉపాధ్యాయులతో, సహ విద్యార్థులతో కలిసి చర్చించి తెలుసుకోవాలి,"



అని సూచించారు. 'విద్యార్థులకు పరీక్షలో ఉన్న ఉత్కంఠ తొలగించి, సునాయాసంగా పరీక్షలు రాయించి ఉత్తీర్ణత పొందొచ్చు. ప్రతీ పనిలో నిబద్ధత ఉండాలి. విద్యను ఎంతో ఇష్టంతో చదివితే, అది మన అవసరమవుతుంది. కష్టంతో చదివితే, అది దూరమవుతుంది. కాబట్టి, చదువులను ప్రేమించాలి, గౌరవించాలి," అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. రఘు, ఇంగ్లీషు ఉపాధ్యాయులు సఫియా సుల్తానా, మురలీధర్ గౌడ్, ప్రకాష్ బాబు, వెంకట నరసింహారెడ్డి, కె.వి. రాధా, గోపాల చారి, సామ రమేష్ పాల్గొన్నారు. అలవాల వెంకట నరసింహారెడ్డి సరోజినీ నాయుడు గురించి చక్కని పాట వినిపించి కార్యక్రమానికి అందాన్ని చేకూర్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. లక్ష్మణ్ ను శాలువాతో సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు రఘు, "ప్రతీ సబ్జెక్టులో మెటీరియల్ విద్యార్థులకు అందజేస్తామని" తెలియజేశారు.

## తలకొండపల్లిలో ఘనంగా ఠాగూర్ బాలాజీ సింగ్ జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు మరియు తెలంగాణ ఉద్యమ నాయకుడు ఠాగూర్ బాలాజీ సింగ్ జన్మదిన వేడుకలు బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, పుట్టపాడు మల్లేష్, తుమ్మ నరసింహ, ఆంజనేయులు, యాదగిరి, గణేష్, నరసింహారెడ్డి, జూలపల్లి శ్రీను, పెరుమండ్ల సురేష్, యాదగిరి, శేఖర్, రాము, శ్రీనివాస చారి, అమరేందర్ తదితరులు హాజరయ్యారు.

## రామేశ్వరంలో పూర్ణిమ సందర్భంగా అన్న వితరణ కార్యక్రమం




**ఫరూక్ నగర్, ఫిబ్రవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో పౌర్ణమి సందర్భంగా ప్రతినెల పౌర్ణమి రోజు అన్న వితరణలో భాగంగా ఈరోజు మాఘ పూర్ణిమ సందర్భంగా అన్నవితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ గుప్తా, నీల రవీందర్ హన్మారి మురళీధర్ గుప్తా గడ్డం ఆంజనేయులు, వీరేష్ ,అశోక్ పోల బాలరాజ్, గజవాడ యశ్వంత్ రాజ్, తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలు

**– కుభ్యాతాండ మాజీ ఉప సర్పంచ్ నైనావత్ శ్రీను నాయక్**



**మాడుగుల, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని, ప్రజలను మోసం చేశారని, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మరియు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు కుభ్యాతాండ గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ నైనావత్ శ్రీను నాయక్. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను నమ్మించినట్టుగా వ్యవహరించారని పేర్కొన్నారు. మల్లు రవి మరియు కసిరెడ్డి నారాయణరెడ్డి రైతులకు, మహిళలకు, నిరుద్యోగ యువతకు, వృద్ధులకు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. ఇర్వీన్ రిజర్వాయర్ కింద భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు పెండింగ్ బకాయిలు చెల్లించమని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇక, శిరసనగండ్ల – అందుగుల మధ్య వాగు వంతెనకు మంజూరు చేయడంలో విఫలమయ్యారని, వయా గిరి కొత్తపల్లి–నర్సంపల్లి వాగు వంతెన నిర్మాణం పనులు ఏమయ్యాయని ప్రశ్నించారు. కుభ్యాతాండ గ్రామపంచాయతీలో మంచినీటి వాటర్ ట్యాంక్ సమస్య పరిష్కారం కోసం ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా కాగితాలకే పరిమితమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చిత్తాపురం శ్రీనివాస్, మాడుగుల గిరిజన మోర్చా అధ్యక్షులు మంగ్తా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

**జఫర్గఢ్ ప్రతినిధి, ఫిబ్రవరి 12, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తల్లి వెంకటమ్మ దశ దిన కర్మలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని వెంకటమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**మొయినాబాద్, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ సౌందర్యను మర్యాదపూర్వకంగా కలిసిన రంగారెడ్డి జిల్లా నాయకులు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజేష్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాచమల్లు జగన్మోహన్, పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ ఆర్కే నగర్ మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావు మరియు జోర్క ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులుకేటాయించాలి

**–తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ**



**వనపర్తి, ఫిబ్రవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం వాటా కేటాయించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న వనపర్తి జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు అన్ని రంగాల తో పాటు విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తామని విద్యకు బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయిస్తామని ప్రకటించింది. రాహుల్ గాంధీ కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని తెలంగాణ రాష్ట్రంలో భారత్ జోడో యాత్ర సందర్భంగా ప్రకటించడం జరిగింది. అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వాల విధానాలనే అనుసరిస్తూ విద్యారంగానికి బడ్జెట్లో 7 శాతం నిధులు మాత్రమేకేటాయించింది. ఇందుకు సాకుగా గత ప్రభుత్వ అప్పుల కారణంగా ఆర్థిక లోటు ఏర్పడినందువలన విద్యకు తక్కువ బడ్జెట్కేటాయించామని భవిష్యత్తులో నిధులు పెంచగలమనిప్రకటించుకున్నారు. కాని ఎంత శాతం పెంచుతామని చెప్పలేదు. తమ మేనిఫెస్టోలో 15% వరకు పెంచుతామన్న వాగ్దానాన్ని కూడా తామే ఉల్లంఘిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వార్షిక బడ్జెట్ ఫిబ్రవరి నెలలో ప్రవేశపెట్టబోతున్నది. ఈ క్రమంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యకు కనీసం 20% నిధులు కేటాయించాలని, అట్టి బడ్జెట్ ను కేవలం ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి మాత్రమే వినియోగించాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శనచేయడం జరిగింది ఈ ప్రదర్శనలో ఉపాధ్యాయులు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సభ్యులు, విద్యా పరిరక్షణ కమిటీ సభ్యులు,విద్యాభిమానులు హాజరై నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ, వనపర్తి జిల్లా జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు కే యోసేపు బి శ్రీనివాసులు శివారెడ్డి, మద్దిలేటి చిన్న రాములు,నారాయణ, వెంకటేశ్వర్లు ఆర్ శ్రీనివాస్ గౌడ్ చంద్రశేఖరు కురుమయ్య పాల్గొన్నారు.

## శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణమహొత్సవ ఆహ్వాన పత్రిక విడుదల



**ఆమనగల్, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ పట్టణంలోని నేడు శివాలయం, అయ్యప్పకొండ నందు తృతీయ వార్షికోత్సవము శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణమహొత్సవం ఫిబ్రవరి 14నుంచి 16వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను ఆలయ నిర్మాణదాత రేగట్టి శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో శివదీక్ష శివస్వాములు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శివదీక్ష గురుస్వాములు సాయిలు శ్రీను, అశోక్, గోపాల్, వెంకట్ బీవీఆర్, గోవర్ధన్, గణేష్, అమర్, దేవరాజ్, దుర్గప్రసాద్, రాజు, వెంకటేష్, శివ, మల్లేష్, నరేష్, శ్రీహరి, ఇతర శివస్వాములు పాల్గొన్నారు.

## రామేశ్వరంలో పూర్ణిమ సందర్భంగా అన్న వితరణ కార్యక్రమం

**ఫరూక్ నగర్, ఫిబ్రవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో పౌర్ణమి సందర్భంగా ప్రతినెల పౌర్ణమి రోజు అన్న వితరణలో భాగంగా ఈరోజు మాఘ పూర్ణిమ సందర్భంగా అన్నవితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ గుప్తా, నీల రవీందర్ హన్మారి మురళీధర్ గుప్తా గడ్డం ఆంజనేయులు, వీరేష్ ,అశోక్ పోల బాలరాజ్, గజవాడ యశ్వంత్ రాజ్, తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# ఆందోళనకారులపై రాక్షసత్వం

**-1400 మంది హత్యకు గురైనట్లు గుర్తింపు**
**-బంగ్లాలో షేక్ హసీనా జమానాపై ఐరాసా నివేదిక**



**న్యూఢిల్లీ,**(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
బంగ్లాదేశ్ అల్లర్లను అణివేసేందుకు ఆనాటి ప్రధాని షేక్ హసీనా క్రూరంగా వ్యవహరించిందని, ఆందోళనకారులను హత్యలు చేయించదని, అప్పటి ప్రభుత్వంపై ఐక్యరాజ్యసమితి సంచలన వ్యాఖ్యలు చేసింది. అధికారం చేజారకూడదనే ఉద్దేశంతో నిరసనకారులను హత్య చేసిననట్లు, దాడులు జరిపినట్లు పేర్కొంది. అవి మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన నేరాలని అభివర్ణించింది. ఐరాస స్పందనను అంతర్జాతీయ మీడియా కథనాలు ప్రచురించాయి. 2024లో జులై, ఆగస్టు నెలల్లో జరిగిన ఘటనలకు సంబంధించిన విచారణ ఆధారంగా ఈ వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొన్నాయి. ఆ సమయంలో సుమారు 1400 మంది ఆందోళనకారులు చనిపోయినట్లు వెల్లడించాయి. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆందోళనలు తీవ్రంగా ఉండటంతో ఆమె దేశం విడిచి, భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. ఆమె రాజీనామాతో బంగ్లాలో అవామీ లీగ్ ప్రభుత్వం పడిపోయింది. ప్రస్తుతం మహమ్మద్ యూనస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది. ప్రస్తుతం హసీనాపై పలు కేసులు నమోదయ్యాయి. బంగ్లాదేశ్‌కు చెందిన అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ గతంలో అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఆమెతోపాటు పలువురు మాజీ క్యాబినెట్ మంత్రులు, సలహాదారులు, మిలటరీ అధికారులపైనా అరెస్టు వారెంట్‌లు జారీ అయ్యాయి. అలాగే ఆమెను స్వదేశానికి రప్పించేందుకు బంగ్లా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.

# బిసిలను అణచాలని చూస్తే ఊరుకోం

**-బిసి లెక్కలన్నీ తప్పుల తడకలే**
**-మేధోమధన సదస్సులో తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు**



**హైదరాబాద్,**(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఎవరైనా బీసీ జాతుల గొంతు మీద కాలు పెడతామని అంటే ఊరుకోం బిడ్డా.. మీ అంతు చూస్తామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు చేశారు. బంజారాహిల్స్ కళింగభవన్‌లో తెలంగాణ ప్రభుత్వ కులగణన సర్వే రిజర్వేషన్ల పూర్వాపరాలు, సమస్యలు, ఆందోళనకర అంశాలు, పరిష్కార మార్గాలు అంశంపై బుధవారం మేధోమధన సదస్సు నిర్వహించారు. -పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ అల్ ఇండియా బ్యాక్ వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్, తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు తీన్మార్ మల్లన్న హాజరై ప్రసంగించారు. మనం ఇప్పటి వరకు కులగణనలోని లోపాలను సమాజం ముందు పెట్టినం.. ప్రభుత్వం చేసిన బీసీ లెక్కలు తప్పు అనడానికి అనేక విధాలుగా ప్రజల ముందు ఉంచామన్నారు. ప్రభుత్వం బీసీ లెక్కల తప్పిదాలను ఎప్పుడు సరిచేస్తదో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల ఆర్థిక పరమైన లెక్కలు కూడా బయటికి రావాలని.. 2 లక్షల 91 వేల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు సగం రావాల్సిందేనన్నారు. ఉమ్మడి ఏపీ నుంచి కూడా బీసీలపై జరిగిన ఆర్థిక దోపిడి అంశాన్ని చర్చకు తీసుకోవాలని.. బీసీలకు జరిగిన అన్యాయన్ని అన్ని రంగాల్లో లెక్కలు తీస్కొని ప్రజలకు వివరించాలని కోరారు. బీసీలకు సీట్లు పార్టీలు వేసే బిచ్చమ్ అని.. అదే రిజర్వేషన్స్ మాత్రం రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలనే గెలిపించాలి.. ఆ దిశగా మనం ప్రణాళిక రచించాలి.. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైండ్ బ్లాక్ అయ్యే రిజల్ట్స్ ఉండాలని బీసీలకు మల్లన్న పిలుపునిచ్చారు. బీసీల కోసం గొంతెత్తి నాకు పార్టీ నోటీసులు ఇస్తే.. ఈ సభ నాకు మద్దతుగా నిలిచిందని ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్స్ సాధించడమే మా అందరి అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పుడున్నది గత తెలంగాణ కాదు.. ఎడ్డి తెలంగాణ కాదు.. చైతన్యం ఉన్న తెలంగాణ.. బీసీలు చైత్యంతో ఉన్నారని అన్నారు. జిల్లా, గ్రామీణ ప్రాంతంలో బీసీలు చర్చ పెట్టాలని.. తీన్మార్ మల్లన్న టీంలో ఆధ్వర్యంలో కొన్ని గ్రామాల్లో జనాభా లెక్కలు తీస్తామని.. ఆ లెక్కలను గ్రామ పంచాయతీ దగ్గర అతికిస్తామని పేర్కొన్నారు.

# అయోధ్య ప్రధాన పూజారి కన్నుమూత

**-ఆచార్య సత్యేంద్ర కుమార్ దాస్ మృతి చెందినట్లు ధృవీకరణ**



**అయోధ్య,**(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అయోధ్యలోని శ్రీ రామ జన్మభూమి ఆలయ ప్రధాన పూజారి, అయోధ్య ధామ్ ఆచార్య సత్యేంద్ర కుమార్ దాస్ మహారాజ్ బుధవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. 83 ఏళ్ల వయసున్న పూజారి.. ఫిబ్రవరి 3న బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి లక్నో సంజయ్ గాంధీ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో చేరారు. తొమ్మిది రోజులుగా చికిత్స పొందుతున్న ... ఆయన ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచినట్లు డాక్టర్లు ప్రకటించారు. ఆచార్య సత్యేంద్ర దాస్ ఈ నెల ప్రారంభంలో బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఆయనను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి సంతాపం తెలిపారు. బాబ్రీ మసీదు కూల్చివేసిన సమయంలోనూ రామమందిరానికి పూజారిగా ఉన్నారు. బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సమయంలోనూ సత్యేంద్రదాస్ కీలక పాత్ర వహించారు. అయోధ్య రామాలయం ప్రధాన పూజారి సత్యేంధ్ర దాస్ 20 ఏళ్ల వయస్సులోనే ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకున్నారు. సత్యేంద్ర దాస్ 34 సంవత్సరాలుగా శ్రీరామ జన్మభూమిలో ప్రధాన పూజారిగా పనిచే స్తున్నారు. ఆయన 1945 మే 20న ఉత్తరప్రదేశ్‌లోని సంత్ కబీర్ నగర్ జిల్లాలో జన్మించారు. సత్యేంద్ర దాస్ తన గురువు అభిరామ్ దాస్ జీ ప్రభావంతో 1958లో అంటే 13 ఏళ్ల వయస్సులో సన్యాసం స్వీకరించారు. అప్పటి నుంచీ ఆయన తన ఇంటిని వదిలి ఆశ్రమంలో నివసించారు. నిర్వాణి అఖాడకు చెందిన దాస్, అయోధ్యలో అందుబాటులో ఉండే సాధువులలో ఒకరు. అయోధ్యతో పాటు, రామాలయంలో జరుగుతున్న పరిణామాలపై... దేశవ్యాప్తంగా అనేక మంది మీడియా వ్యక్తులకు అందుబాటులో ఉండే వారు. రామమందిర ఉద్యమం, ముందుకు సాగే మార్గంపై మీడియా అడిగిన అన్ని ప్రశ్నలకు దాస్ చాలా ఓపికగా సమాధానాలిచ్చేవారు. కూల్చివేత తర్వాత కూడా, దాస్ ప్రధాన పూజారిగా కొనసాగారు. రామ్ లల్లా విగ్రహానికి తాత్కాలికంగా ప్రతిష్టించినప్పుడు పూజలు చేశారు.

# గాంధీ ఆస్పత్రికి రోడ్డు ప్రమాద మృతుల బాడీలు

**హైదరాబాద్,**(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళా నుంచి తిరిగొస్తుండగా మధ్యప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఏడుగురు యాత్రికులు దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. వీరి మృతదేహాలను రెండు అంబులెన్సుల్లో జబల్‌పుర్ నుంచి సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తీసుకొచ్చారు. పోలీసులు, డీఎంహెచ్‌వో, రెవెన్యూ అధికారుల సమక్షంలో మృతదేహాలను కుటుంబ సభ్యులకు




అప్పగించారు. మల్లారెడ్డి, సంతోష్, శశికాంత్, రవి, రాజు మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి నాచారం నుంచి వచ్చిన వారి కుటుంబసభ్యులకు అప్పగించగా.. బ్యాంక్ మేనేజర్ టీవీ ప్రసాద్ మృతదేహాన్ని తార్నాకలోని గోకుల్‌నగర్‌లో ఉండే ఆయన కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బాధిత కుటుంబసభ్యులు, బంధువులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# రాచూరు - వెల్దండ బీటీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమం



**వెల్దండ, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని రాచూరు - వెల్దండ బీటీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రోడ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాచూరు - వెల్దండ రోడ్ నిర్మాణంతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత్ రెడ్డి, తిరుపతిరెడ్డి, కొయ్యల పుల్లయ్య, హమీద్, మట్ట భరత్, గుద్దటి కిష్టాల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో దుబ్బాక ఆర్.ఐ



**సిద్ధిపేట, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దుబ్బాక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్.ఐ గా పని చేస్తున్న నర్సింహా రెడ్డి లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. పట్టా పాస్ బుక్‌లో పేరు మార్పు కోసం మహిళ రైతు నుంచి లంచం డిమాండ్ చేసిన ఆర్.ఐ, ఇందుకోసం సిద్ధిపేటలోని టీ షాప్‌లో సిట్టింగ్ ఏర్పాటు చేసుకున్నాడు. దుబ్బాకలో ఎవరికైనా డౌట్ రావచ్చునని, సిద్ధిపేటలో డబ్బులు వసూలు చేసేందుకు ప్లాన్ చేశాడు. టీ షాప్‌లో మహిళా రైతు నుంచి లక్ష రూపాయల లంచం తీసుకుంటూ నర్సింహా రెడ్డి ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.

# వెట్టి చాకిరిని నిర్మూలిద్దాం

**జిల్లా న్యాయ సేవా సంస్థ సెక్రెటరీ రజిని**




**వనపర్తి, ఫిబ్రవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
బొండెడ్ లేబర్ ఆబోలిషన్ డే సందర్భంగా అంతర్జాతీయ న్యాయ మిషన్ వారు రూపొందించిన పోస్టర్లను వనపర్తి జిల్లా న్యాయ సేవా సంస్థ సెక్రెటరీ రజిని జిల్లా కోర్టు ఆవరణలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు చిన్నమ్మ థామస్ తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాండడ్ లేబర్ కు వ్యతిరేకంగా ఫిబ్రవరి మాసం మొత్తం అవగాహన కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా చైల్డ్ లేబర్ బాండెడ్ లేబర్ ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవా సంస్థ ప్రతి నిధులకు లేదా 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు లేదా పోలీసు 100 నెంబర్లకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బాల గంగయ్య, ఆంజనేయులు, రఘు ,శంకర్, సఖి కేంద్రం నిర్వాహకురాలు కవిత, లీగల్ కౌన్సిలర్ కృష్ణయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# గందే సురేష్ గుప్తా ను సన్మానించిన ఆర్యవైశ్య మహాసభ సభ్యులు



**ఫరూక్ నగర్, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగా రెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన గందే సురేష్ గుప్తా ను ఫరూక్ నగర్ మండల రామేశ్వరంలో జరిగిన అన్న వితరణ కార్యక్రమంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాసభ సభ్యులు, ఫరూక్ నగర్ మండల ప్రజలు పాల్గొని, గందే సురేష్ గుప్తా ను ఘనంగా సత్కరించారు.